# ★ దోపిడీ ★

★ రాజా ★

★

బొంబాయికి ప్రయాణంచేస్తూ నేనొక అమెరికన్ కథ ఒకటి చదివాను. అది చాలా బాగుంది. అందులో ఒక్క అమెరికన్ అమ్మాయి తన మేనత్త ఉన్న ఊరు వెడుతుంది. అక్కడ డోర్ బెల్ మ్రోగించగానే ఒక మనిషివచ్చి తలుపు తీస్తాడు. అప్పుడా అమ్మాయి తన మేనత్తపేరు చెప్పి, 'ఉన్నారా?' అని అడుగుతుంది. వాడు వెంటనే గొణుక్కుని 'లేరు' అని చెప్పి, ధామ్మని తలుపువేసేస్తాడు, ఆ అమ్మాయి మంచిసమయజ్ఞురాలు గాబట్టి ఏదో విపరీతం అయి ఉంటుందని ఊహించి వెంటనే పోలీసు స్టేషనుకి ఫోన్ చేస్తుంది. జనమంతా గుమిగూడతారు. పోలీసులు ఆ దొంగలిద్దర్నీ పట్టేసుకుంటారు. ఆ అమ్మాయి ఎంతో తెలివిగా సమయానుకూలంగా ఆలోచించింది అమెరికన్ కాబట్టి.

నాకీ కథచాలా నచ్చింది. ఇదే సమయంలో ఒక ఇండియన్ యువతే అయితే బేజారెత్తిపోయి సామానంతా దొంగలకి అర్పణచేసేసుకోదూ?

అప్పటకి నేను రెండు నెలలపాటు 'టూర్' నించి తిరిగి బొంబాయి వెడుతున్నానన్నమాట. స్టేషన్లో దిగి, ఒక టాక్సీలో యింటికివచ్చాను. ఒక లెదర్‌సూట్‌కేసూ, ఒక బెడ్డింగూ. ఒక పెట్టే నా సామాన్లు. ఇంటికి రాగానే సామాను పేవ్‌మెంటుమీద పడేసి టాక్సీవాడు డబ్బు తీసుకుని చక్కా పోయాడు.

అక్కడ మా నౌకరు కొడుకు ఆడుకొంటూండడం చూచి, సామాను చూస్తూండమని చెప్పి, నౌకర్ని పిలవడానికని వాణ్ణి అంతస్థుకి వెళ్ళిపోయాను.

నా గది చేరుకుని డోర్‌బెల్ మ్రోగించాను. చాలా సేపటికి ఒక క్రొత్తవాడు తలుపుతీశాడు. వాడు నా వంక సందేహంగా చూసి, "ఏం కావాలి?" అన్నాడు.

"ఏమిటీ? నేనేమన్నా పొరపాటుచేశానా?" అనుకుని నా తలుపుమీద నెంబరూ, నా నేమ్ ప్లేటూ చూశాను. నేను పొరపాటు పడలేదు.

నాకు వెంటనే వీడు దొంగని తట్టింది. సరిగ్గా అమెరికన్ అమ్మాయి ఉన్న పరిస్థితిలోనే నేనూ ఉనాన్ను. నా భార్య యింట్లోలేని సమయంలో వీడు దొంగతనానికి చొరబడి ఉంటాడు.

నేను వెంటనే, "త్రిలోకరావుగారున్నారా?" అని అడిగాను, ఆ పేరుగలవాళ్ళెవరూ ఆ ప్రాంతాల్లో లేరని తెలిసీకూడా. ఏమంటే అది దొంగని పట్టడానికి మంచి ప్లాను.

"లేరు" అని చెప్పేసి, వాడు ధామ్మని తలుపు వేశేశాడు.

వెంటనే నేను వాణ్ణి పట్టేందుకు ఒక ప్లాను యోనికి వచ్చాను, మాట్లాడకుండా, చప్పుడు చెయ్యకుండా నేను ఆ తలుపుకి బయట గొళ్ళెం

వేశాను. ఇంకా లోపలివాడు బయటికి రాలేదు. కథలో పిల్లి కేవలం అబలగాబట్టి పోలీసుల సహాయం కావలసి వచ్చింది.

నేను డాబామీద కెక్కి—పోయి అక్క—డినించి నా గది వరండామీదకి మెల్లిగా పాకుతూ పోవచ్చు. నేను మెల్లిగా జారుతూ ఉండగా రోడ్డు మీదనించి, "దొంగ! దొంగ!" అని కేక వినిపించింది. ఎవడో వెధవ నేను పాకుతూఉండడం గమనించి దొంగనుకుని అలా కేకేసి ఉంటాడు. వాడెవడో చూద్దామని అటేపు తలతిప్పేసరికి చెయ్యిజారి, ధబ్బున బుర్ర చితికేట్లా నా గది వరండాలో పడ్డాను. నేను బుర్రరాసుకుంటూ లేచేలోగానే ఎవరో కర్రపుచ్చుకుని నన్ను బాదడం ఆరంభించారు. ఆరో దెబ్బకో, ఏడో దెబ్బకో నేను స్పృహతప్పి పడిపోయాను. ఒక దెబ్బ నా తలకి తగిలి ఉంటుంది.

నేను కళ్లుతెరిచి చూసేసరికి నా భార్య మంచుతో నా తలమీదా, నుదుటిమీదా ఉపచారాలు

ఆనందవాణి

పోస్టుబాక్సు నెంబరు

1583

—మేనేజరు

చేస్తోంది. ఆమె మొహం చూస్తే నాకు ఫ్లారెన్సు నైటింగేల్ చేసినసేవ జ్ఞాపకానికొచ్చి నవ్వాను.

నాలోంచి ఎన్నో ప్రశ్నలు వస్తున్నాయి. చివరికి ఎలాగో అడిగాను, "ఎక్క—డున్నానునేను?"

"మన యింట్లోనే ఉన్నారు."

నేను నా చుట్టూ చూశాను. అదుగో మా పక్కి—ంటిపిల్ల. పద్మవాళ్ళమ్మతో వచ్చింది. అదుగో ఎదురింటి ప్లీడరుగారూ, ఆయన సతీమణీ....

నా కళ్లు క్రమంగా గుమ్మందగ్గిర నించున్న ఒకడిమీద పడ్డాయి.

"ప .... ట్టుకోండి అదుగో దొంగ .... !" అంటూ చేత్తో వాణ్ణి చూపించాను. నేను కూర్చోబోయి, బాధగా వెనక్కి—పడిపోయాను. నా తల చాలా నెప్పెడుతోంది.

మా ఆవిడ నన్ను బుజ్జగిస్తూ, లాలనగా, "ఏమిటో! మరేమీ అనుకోకండి. వాడు మన కొత్తనౌఖరు. మన పాతవాడి తండ్రి పోయాడని పల్లెగ్రామం వస్తే వాడు వెళిపోయాడు. అంచేత వాడిబదులు వీణ్ణి పెట్టాను. వీడిపేరు గోపాల్!" అంది.

గోపాల్ భయంతో విలువెల్లా ఒణికిపోతున్నాడు. "అబ్బ! ఎంత గట్టిగా కొట్టాడు." అంటూ మూలిగాను.

ఇంతలో ఎవడో ఏడుస్తున్నట్టు వినిపించింది. నేనింతకుముందు సామాను చూడమని చెప్పిన నౌకరు కుర్రాడే వాడు.

మా ఆవిడ వాణ్ణి అడగ్గా వాడు చివరికి చెప్పాడు. వాడు దొంగ అని కేక విని మేడమీదకి పరుగెత్తుకువచ్చాట్ట! మళ్ళా క్రిందికి వెళ్లేసరికి సామానేమాత్రమూ లేకుండా మాయమైపోయిందిట!

నిజమైన దోపిడీ!

నేను రెండోసారి మూర్ఛపోయాను.